వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 22 నవంబరు 2024

# కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ చేయాలి



**ఆరోగ్య ఉప కేంద్రంకి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి**

**పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి**

కామారెడ్డి వాస్ టుడే నవంబర్ 21: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన వరి పంటను రైస్ మిల్లర్లకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ సరిగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం రోజున సదాశివ నగర్ మండలం కుప్రియాల్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వరి పంటను శుభ్రం చేసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. ఎన్ని రోజుల క్రితం వరి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చారని రైతులను అడిగారు. వారం క్రితం తీసుకవచ్చమని రైతులు తెలిపారు. ఇప్పటివరకు 1877.20 క్వింటాళ్ల వరి పంటను 54 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు, కొనుగోలు చేసిన దానిలో 45 మంది రైతు ల వరి పంట1652 క్వింటాల్లు రైస్ మిల్లులకు పంపడం జరిగి, ట్యాబ్ ఎంట్రీ చేసినట్లు సెంటర్ ఇన్చార్జి తెలిపారు. మిగతావి లోడింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండలం కుప్రియల్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం బాలింతతో మాట్లాడుతూ, ఆసుపత్రికి ఎందుకు వచ్చారు అని అడుగగా, వైద్య పరీక్షలకు రావడం జరిగిందని తెలిపారు. రోజుకు ఎంతమంది రోగులు వస్తున్నారు అని డాక్టర్ ఆష్మ ను అడుగగా, సుమారు 30 మంది రావడం జరుగుతున్నదని తెలిపారు. ఆశ లు వారి పరిధిలో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

పిల్లలకు విద్య బుద్దులు నేర్పించాలని, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కుప్రీయాల్ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామ్, మామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారు, పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వంటి విషయాలు అడిగారు. పిల్లలకు బాలమృతం, పౌష్టికాహారం, అందించడంతో పాటు, ఆట పాటలు నేర్పిస్తున్నమని, పప్పెట్ బొమ్మతో, రికార్డర్ తో ఆటపాటలు నేర్పిస్తున్నామని అంగన్వాడీ టీచర్ తెలిపారు. అనంతరం పిల్లల హాజరు, స్టోర్ రూం లోని సరుకులు, వండిన పదార్థాలన్నీ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి చందర్ నాయక్, సూపర్ వైజర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం

భద్రాచలం, నవంబర్ 21 ( వాయిస్ టు డే ): భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని వయసు పైబడి కంటి సంబధిత అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వృద్ధులు కు ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు కళ్ల జోడ్లు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమం లో ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్దులకు కళ్ల జోడ్లు అందజేశారు. ఎస్ఆర్ఏ వాసా అసోసియేషన్ యుఎస్ఏ, 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు మారుతి నర్సింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు తెలిపారు. ఈ సందర్భం గా ఎంఎల్ఏ మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలు మరియు 'పుష్ప కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారం అభినందనీయమని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని విభాగాల్లో ప్రత్యేక నిపుణులతో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎంఎల్ఏ వెంకట్రావు తెలిపారు. ఏజన్సీ ప్రజలు కంటి వైద్య శిబిరాలను సద్వినియోగ చేసుకోవాలని ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఆర్డీవో దామోదర్ సూచించారు. అనంతరం ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ కంటి వైద్య శిబిరానికి హాజరైన వారిలో 650 మందికి దశలవారీగా కంటి ఆపరేషన్లు చెపించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 200 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించామని అన్నారు. కంటి చూపు తక్కువ ఉన్న 350 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కి చెందిన వై. సూర్యనారాయణ, ఎ. జగదీష్, సి. హెచ్ రామలింగేశ్వరరావు, డా. భాను ప్రసాద్, డా. చైతన్య, బి. వెంకటరెడ్డి, గోళ్ళ భూపతిరావు, సీతారామిరెడ్డి, జి.సంజీవరావు, బోగాల శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వి. కామేశ్వరరావు, కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా ఎంట్రీ చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాస్ టుడే నవంబర్ 21 : గురువారం సదాశివనగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను సందర్శించారు. అక్కడ సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ తీరును పరిశీలించారు. ప్రతీ వ్యక్తి, ప్రతీ అంశం కు సంబంధించిన సేకరించిన వివరాలు పక్కాగా డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒకటికి, రెండు సార్లు పరిశీలించి నమోదు చేయాలని ఆపరేటర్లకు తెలిపారు. డాటా ఎంట్రీ లను సంబంధిత అధికారులు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## పిల్లలు ఉండగా అనాధైనా తల్లి గవర్నమెంట్ హాస్పిటల్లో వదిలి వెళ్ళిపోయినారు

### అండదండగా నిలిచిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్



కామారెడ్డి వాస్ టుడే నవంబర్ 21: పిల్లలను పెంచి పెద్ద చేస్తే వృద్ధాప్యంలో తోడుగా అండగా నిలుస్తారని భావించిన ఓ వృద్ధురాలకు సొంత పిల్లలే ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి పత్తా లేకుండా పోయిన ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లికి చెందిన గీకూరి సాయవ్వకు ఇద్దరు కుమారులు ఒక కూతురు కాగా ఒక కుమారుడు మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో ఆస్తులన్నీ అమ్ముకొని పదేళ్లుగా కామారెడ్డి లో నివాసం ఉంటున్నారు. సాయవ్వకు కొడుకు వెంకటేష్, కోడలు, కూతురు ఉన్నారు. ఈనెల 18న సాయవ్వ కిందపడి పోవడంతో చేయి విరిగింది. సాయవ్వ ను ఆమె కూతురు జిల్లా ఆస్పత్రిలో చేర్పించి వెళ్లిపోయింది. నాలుగు రోజులుగా ఆమె కోసం ఆసుపత్రికి ఎవరు రావడం లేదు. కొడుకు కూతురుకు ఫోన్ చేస్తే స్పందించడం లేదు. దీంతో ఆస్పత్రి వైద్య సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మణ్ ఆ వృద్ధురాలికి సేవలందిస్తున్నారు. అందరూ ఉండి అనాధగా ఆ అవ్వ ఇతరుల సేవలను పొందుతుంది. సాయమ్మ కూడా పెట్టిన ఆస్తులను మాత్రం అనుభవిస్తున్న కొడుకు కోడలు కూతురు బాగోగు లను మాత్రం చూడడం లేదు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### మండల విద్యాధికారి శ్రీనివాస్



మందమర్రి నవంబర్ 21 (వాయిస్ టుడే): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, మందమర్రి మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల హాజరు నమోదు, వివిధ రికార్డులను,పాఠశాల పరిసరాలను పని విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి మేధా శక్తిని పరీక్షించి పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రభుత్వ పాఠశాలను పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామం నుండి బొమ్మలరామారం వరకు బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.అనంతరం మైలారం కింది తండా లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మీ రిజర్వ్ హెడ్ క్వార్టర్ నిర్మాణ భవనాన్ని సందర్శించిన కమిషనర్ సుధీర్ బాబు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జోన్ పరిధి యాదగిరిగుట్ట సైదాపురంలో ఆర్మీ రిజర్వ్ హెడ్ క్వార్టర్ నిర్మాణ భవనాన్ని సందర్శించిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు.అనంతరం పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రారంభ విధివిధానాల గురించి చర్చించారు.భువనగిరి జోన్ గల కేసులకు సంబంధించిన అంశాల పై పోలీస్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో సహా చట్టం 2005పైన అవగాహన కార్యక్రమం...




కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 21: ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ హై స్కూల్ లో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ గాంధీ గారు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఏ సలీం పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005 మరియు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు కొత్త చట్టాల గురించి BNS, BNSS, BSA కూడా అవగాహన కల్పించారు, అలాగే ఈ సందర్భంగా ఈక శ్రీనివాస్రావు న్యాయవాది మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు విధానాన్ని మొదటి అప్పీళ్లు రెండవ ఆపిల్ విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ ప్రధాన కార్యదర్శి లెక్కల రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు ఈ సందర్భంగా వారు కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కల్పించారు. అలాగే లింగమయ్య కామారెడ్డి జిల్లా సలహాదారులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత జవాబుకు దారిదనం కలిగి ఉండాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష, సిహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట్ జిల్లా ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌లో విద్య వైద్య శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కోసం డెడ్‌బాడీ అప్పగింత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా నవంబర్ 21: జడ్చర్లబీనవాబుపేట్ మండలం లోకిరేపు గ్రామానికి చెందిన గోకరి చెన్నమ్మ , వయసు 90 సంవత్సరాలు ఆరోగ్యం క్షీణించి గురువారం మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వం ఆసుపత్రిలో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యుల ఒప్పందం ప్రకారం కండ్లను హైదరాబాద్ ఎల్.వి ప్రసాద్ ఆసుపత్రికి డొనేట్ చేయడం జరిగింది మరియు డెడ్ బాడీ, నారాయణపేట జిల్లా ప్రభుత్వం మెడికల్ కాలేజీకి లో విద్య వైద్య శిక్షణ పొందుతున్న విద్యార్థుల కోసం డెడ్ బాడీని డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తమ కుమారుడు గోరింక కృష్ణ కుటుంబ సభ్యులు గ్రామస్తులు బంధుమిత్రులు నారాయణపేట జిల్లా ప్రభుత్వం కాలేజీ యజమాన్యం పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు

### ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్

భద్రాచలం, నవంబర్ 21 ( వాయిస్ టు డే ). మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అని, ప్రతి ఒక్కరూ విధి గా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక బీసీ బాలికల వసతి గృహం లో విద్యార్డులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సదస్సు నిర్వహించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో ఎస్సై మధు ప్రసాద్ ట్రాఫిక్ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెంట్ , సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. దాని వలన మన ప్రాణాలు సురక్షితంగా ఉంతాయని తెలిపారు. మనకోసం ఇంట్లో కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందనే విషయాన్ని వాహనదారులు అర్థం చేసుకోవాలి అని ఆయన చెప్పారు. వాహనాలు అతివేగంగా నడపరాదని అన్నారు. మరి ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులు కు సూచించారు. దీని వలన ప్రాణాపాయస్థితి ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, రమేష్ వసతి గృహ సంక్షేమ అధికారులు నరసింహారావు, అపర్ణ, అరుణ పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

మక్తల్ నవంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 25న ప్రతిష్టాత్మకంగా జరగనున్న సదర్ ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా బృందం ఆహ్వానించింది. ఎమ్మెల్యే నివాస గృహంలో కలిసి, ఆయనను శాలువాతో సత్కరించి, 25వ తేదీ సాయంత్రం జిల్లా కేంద్రంలో జరిగే ఉత్సవాలకు హజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా యాదల సంఘం నేతలు మాట్లాడుతూ... సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షించ దగిన విషయం అన్నారు. జిల్లా లోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొంటారని, జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ కుటుంబ సభ్యులు అందరూ 25వ తేదీ జిల్లా కేంద్రానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్, మఖ్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు నర్సిములు యాదవ్(వనయకుంట), నగేశ్ యాదవ్ (పంచలింగాల), గోపాల్ యాదవ్, రాజు యాదవ్, చిన్నన్న యాదవ్, క్రిష్ణ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

